# చావుకు ముందు

రచన : విజయభాస్కర్

నా పేరు రాజు. దేవుళ్ళనీ, దయ్యాలనీ మూఢనమ్మకాలు నాకు లేవు. కాని ఈ ప్రపంచంలో - చావు పుట్టుకల వెనుక ఒక మహత్తరమయిన శక్తి ఉందని మాత్రం భావిస్తాను. ఈ శక్తి మూఢనమ్మకాలుకు అతీతమని నా ఊహ, మనం మంచి మార్గంలో నడవాలి, మంచిపనులు చేయాలి. మనకు ఆత్మతృప్తి. అబద్ధమాడకూడదు. అన్యాయం చేయకూడదు. ఇది మనస్తృప్తి. ఇతరులకు హానికరం కానిది ఏ పనైనా చేయి. అది మానవత్వమనిపించుకుంది.

నేను ఎప్పుడూ ఒకే ఒక విషయం గూర్చి తరచుగా ఆలోచిస్తాను. మనిషి పుట్టడం గురించి కాదు. మనిషి చావుగురించి. మనిషి (చిన్నా పెద్ద) ఎవరైనాసరే, చనిపోయే ముందు ఎలాంటి అనుభూతికి (బాధ) గురి అవుతాడు. అతనికి ఏ విధంగా అనిపిస్తుంది. ఎప్పుడూ దానిగురించే యోచిస్తూ ఉంటాను. కాని, నాకు ఎటూ తోచదు. విచిత్రంగా అనిపిస్తుంది. అప్పుడప్పుడూ అయోమయంగా అనిపిస్తుంది.

ఇలా కొన్ని సంవత్సరాలు గడిచి పోయాయి. ఒకనాడు నాకు ఉదయం నుండి సాయంత్రం వరకు చాలా సంతోషంగా గడిపింది. నిద్రపోయే ముందు అలలపై తేలుతున్నంత ఆనందంగా నిద్రపోయాను.


ఎల్లప్పుడూ......
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.



మన్నికకు, ఆహ్లాదానికి...
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్ పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.


నేను నిద్రపోయిన తరువాత కల వచ్చింది. "నేను ఆనందంగా అలలపై తేలిపోతున్నాను. అనుకోకుండా నాకు స్పృహ తప్పింది. అపుడు నేను మృత్యులోయలో పడిపోయాను. నా జీవం పోవడానికి ఇంకా కొద్దిగంటలే ఉంది. అపుడు నా బాధ చెప్పనలవికాదు. ప్రాణం పోవడం లేదు. బయటి ప్రపంచాన్ని గుర్తించడం లేదు. నా మెదడు. అంధకార బంధురమయి పోయింది. ఒడ్డునపడిన చేపలాగా గిలగిలా తన్నుకుంటుంది. నరకం అంటే ఎలా ఉంటుందో చూచాయగా తెలిసి వచ్చింది. ఆ సమయంలో నేను మనిషిగా ఎందుకు పుట్టాను అనిపించింది. నేను పిల్లల్ని ఎందుకు కన్నానా, అనిపించింది. నా పిల్లలు ఈ ప్రపంచంలోని మనుషులు అందరూ ఇంతటి బాధ గుప్తంగా అనుభవిస్తూ చస్తారా! నా హృదయంలో ములుకులా గుచ్చుకుంది. ఇక కొద్ది క్షణాల్లో చనిపోయే ముందు ఆకాశానికి, భూమికి మధ్యన వ్రేలాడుతున్నట్టుగా ఫీలయ్యాను. (బాధననుభవించాను) కాని, నేను చనిపోలేదు.

తరువాత చుట్టూ ఎడారి కనిపించింది. "ఆ ఎడారిలో సరస్సులు, నీటికొలనులు. కాని, నాకు దాహం కాలేదు-"

మనిషి చనిపోయే ముందు ఎలాంటి అనుభూతిని పొందుతాడో కలదారా తెలుసుకున్నాను.


**Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugasa Mudali Street, Madras-600 079.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.**